# ఎమ్మెల్యే పచ్చగా

ఆయన అధికార పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యే. మంచి పలుకుబడి కలిగిన వ్యక్తి. అన్నిటినీ మించి ముఖ్యమంత్రి వైఎస్‌కు అత్యంత సన్నిహితుడు. మరి అంత పెద్దమనిషి తలచుకుంటే జరగని పని ఉంటుందా? పారిశ్రామికవాడలో కాలుష్య నిరోధం కోసం పచ్చని వనాన్ని (గ్రీన్‌బెల్టు) పెంచడానికి వేరే సంస్థకు లీజుకిచ్చిన 24 ఎకరాల భూమిని ఆయన కుమారుడికి అధికారులు ధారాదత్తంచేసేశారు. ఆ భూమిలో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేస్తారట. అక్కడా గడ్డి పెంచుతారు కాబట్టి.. పచ్చదనమే ఉంటుందట. కాలుష్యానికి ఏ ఇబ్బందీ రాదని స్వీయ ధ్రువపత్రాలూ దయచేస్తున్నారు. ఆ ఎమ్మెల్యే పేరు ముత్తా గోపాలకృష్ణ. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

- రూ.50 కోట్ల భూమి ధారాదత్తం
- పచ్చటి వనాలు పెంచాల్సిన భూమిలో గోల్ఫ్‌కోర్సు
- ముత్తా గోపాలకృష్ణ తనయుడి సంస్థకు కేటాయింపు
- ఆగమేఘాల మీద ఏపీఐఐసీ ఆదేశాలు
- అకారణంగా బయో ఎనర్జీతో ఒప్పందం రద్దు
- పచ్చిగడ్డితో కాలుష్యం తగ్గుతుందట
- అధికారుల వింతవాదన




నేచురల్ బయో ఎనర్జీకిచ్చిన స్థలంలో బోర్డు పాతిన కోసీ వరల్డ్ రిసార్ట్స్


వుంద్రు నరసింహారావు

కాకినాడ నుంచి న్యూస్‌టుడే ప్రత్యేక ప్రతినిధి


**కా**కినాడ సముద్రతీరంలో వాకలపూడి, తమ్మవరం, నేమాం తదితర గ్రామాల రైతుల వద్ద రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ) 653.34 ఎకరాలను సేకరించి వాకలపూడి పారిశ్రామిక పార్కును 2002లో ఏర్పాటు చేసింది. ఈ పార్కులో అనేక పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. రిలయన్స్ ఇండ్రస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రస్తుతం ఓ పరిశ్రమను పెడుతోంది. ఆసియాలోనే మొదటి సారిగా నేచురల్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థ.. బయోడీజిల్ ఉత్పత్తి పరిశ్రమను ఈ పార్కులోనే 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తోంది. కొత్తఏడాది ఈ నెల లోనే ఇక్కడ బయోడీజిల్ ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ పారిశ్రామిక పార్కులో కాలుష్య నియంత్రణకు వివిధ చోట్ల పచ్చటి వనాలు (గ్రీన్‌బెల్టు) పెంచడానికి దాదాపు 60 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందుకోసం రిలయన్స్, బయోడీజిల్ పరిశ్రమల ఎదురుగానే 30 ఎకరాలను మినహాయించారు (తర్వాత ఇది 23.93 ఎకరాలేనని తేలింది). నిబంధనల ప్రకారం బయోడీజిల్ పారిశ్రమికవేత్తలు కాలుష్య నియంత్రణ కోసం కనీసం 20 ఎకరాల్లో పచ్చటివనాలు పెంచాలి. ఈ నేపథ్యంలో సదరు 30 ఎకరాలను తమకు లీజు కింద ఇస్తే.. సొంత డబ్బుతో ఆ ప్రాంతాన్ని పచ్చటి వనంగా (మిగతా 2లో)